మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 347 ఆదివారం 04 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

## కార్డియాలజీ విభాగం లో నూతన బెడ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



3

## ఆ ఉగ్రవాదుల్ని వదిపెట్టం



మన గళం, న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్, పహల్గామ్‌లోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై కాల్పులు జరిపిన సంగతి 2




### పాక్‌పై భారత్ ఎకనామిక్
## సర్జికల్ స్ట్రయిక్

**పార్సిల్స్, మెయిల్స్ సేవల నిలిపివేత**


మన గళం, న్యూఢిల్లీ : పాకిస్తాన్‌పై ముప్పేటదాడి చేస్తోన్న మోదీ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. విర్రవీగుతున్న పాకిస్తాన్ ఆర్థికవ్యవస్థను దెబ్బతీస్తేనే కరెక్ట్ అని కేంద్రం 2



## పుష్ప సీన్ తరహాలో
# స్మగ్లింగ్

- ఆపినా ఆగని క్యాబేజీ లోడ్ లారీ..
- ఛేజ్ చేసి ఆపి చెక్ చేయగా.. షాక్
- 84 ఎర్రచందనం దుంగలు స్వాధీనం
- ఎట్టకేలకు అటవీ అధికారులు చేజింగ్‌లో సక్సెస్
- కడప జిల్లాలో చోటు చేసుకున్న ఘటన

మన గళం, కడప : కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో కడప - చెన్నై ప్రధాన రహదారిపై పుష్ప సినిమా స్టైల్‌లో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ దొరికిపోయారు. క్యాబేజీ మాటున ఎర్రచందనం దుంగలు ఉంచి అతి చాకచకంగా బార్డర్ దాటించడానికి ప్రయత్నించారు. అయితే అటవీ అధికారులు వారి ఆట కట్టించారు. అక్రమ రవాణా చేస్తున్న 84 ఎర్రచందనం దుంగలను అధికారులు స్వాధీనం చేసుకొని లారీని సీజ్ చేశారు. ప్రధాన రహదారిపై ఒంటిమిట్ట చెరువు కట్ట సమీపంలో అనుమానాస్పదంగా వస్తున్న ఒక మినీ లారీని అటవీ అధికారులు తనిఖీ చేయడానికి ప్రయత్నించగా.. ఆపకుండా వేగంగా వెళ్లిపోయారు. భాకరాపేట చెక్ పోస్ట్ వద్ద వాహనాన్ని ఆపడానికి ప్రయత్నించినా అతివేగంగా వెళ్లిపోవడంతో వాహనాన్ని అటవీ అధికారులు వెంబడించారు. సినిమా స్టైల్‌లో స్మగ్లర్ల లారీని అటవీ అధికారులు వెంబడించారు. అటవీ అధికారులు వెంబడిస్తున్నారని తెలుసుకున్న స్మగ్లర్లు కడప శివార్లలో లారీని వదిలి పరారయ్యారు. ఎట్టకేలకు అటవీ అధికారులు 2




### ఆపిల్‌ను వెనక్కినెట్టిన
## మైక్రోసాఫ్ట్

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: టెక్నాలజీ ప్రపంచంలో సుదీర్ఘ కాలంగా అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆపిల్‌ను వెనక్కి నెట్టి, సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. క్లౌడ్ 2

### క్షిపణి ప్రయోగించి
## నవ్వులపాలైన పాక్..!



మన గళం, న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్ర దాడి తరువాత మళ్లీ పాకిస్తాన్ కవ్వింపు చర్యలు కొనసాగుతున్నాయి. భారత్‌తో తీవ్ర ఉద్రిక్తతల 2

## ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసు

**ఉగ్రదాడి గురించి పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందన్న పాల్**

మన గళం డెస్క్ : పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందని అన్నారు. పహల్గామ్‌లో దాడులు ఎవరు చేశారు, ఎందుకు చేశారు, వారి వెనుక ఎవరున్నారనే విషయాలు అమెరికా నివేదికలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ దాడి ఎవరు, ఎవరి కోసం చేశారనే వివరాలు కూడా నివేదికలో ఉన్నాయని తెలిపారు. వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టును టర్కీలోని సౌదీ ఎంబసీలోనే ముక్కలు ముక్కలు



2

## మరోసారి వీధికుక్కలు అలజడి

**నంద్యాల జిల్లాలో స్వైర విహారం**



మన గళం, అమరావతి : వీధికుక్కలు హడలెత్తిస్తున్నాయి. శునకాల దాడులకు ఏమాత్రం ఫుల్ స్టాప్ పడడం లేదు. ఏ మూల నుంచి ఏ కుక్క వచ్చి దాడిచేస్తుందో తెలియని భయానక పరిస్థితి ఏర్పడింది. చిన్నారులను ఒంటరిగా వదిలి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఏర్పడింది. వీధిలోనే సొంత ఇంటి ముందే ఆడుకుంటున్నా ఎప్పుడు ఏం జరుగుతుందో కుక్కలు ఏం చేస్తాయో అనే భయంతో ప్రజలు వణికిపోతున్నారు. కాగా తెలుగు రాష్ట్రాల్లో మరోసారి వీధికుక్కలు అలజడి సృష్టించాయి. ఏదో ఒక ప్రాంతంలో చిన్నారుల ప్రాణాలను బలి తీసూకుంటూన్న వీధి కుక్కలు తాజాగా నంద్యాల జిల్లాలో స్వైర 2

### జాబ్ నోటిఫికేషన్ విడుదల
## చేసిన ఏపీ ప్రభుత్వం

- ఎంబీఏ లేదా పీజీ ఉత్తీర్ణత అర్హత
- ఎంపికైన వారికి నెలకు రూ.60,000 వేతనం

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్ర ప్రణాళికా శాఖలో ఖాళీగా ఉన్న 175 యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్ రూపకల్పన, ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయం కోసం ఈ నియామకాలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఈ యంగ్ ప్రొఫెషనల్స్ నియామకాలు ఏడాది కాలానికి ఒప్పంద పద్ధతిలో జరుగుతాయి. అభ్యర్థుల 2



### కూటమి ప్రభుత్వంపై
## శైలజానాథ్ ఫైర్

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంటే కేవలం అమరావతి మాత్రమే కాదని, తరతరాలుగా వెనుకబాటుకు గురైన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని వైసీపీ నేత సాకే శైలజానాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను కేవలం అమరావతి నిర్మాణానికే ధారపోయడం ద్వారా 2

## రైతుల కష్టాలు పట్టవా?



మన గళం, అమరావతి : రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారి గోడును పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అన్నదాతలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తున్నా, ప్రభుత్వ యంత్రాంగం కనీసం స్పందించకపోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేశారు. “చంద్రబాబు గారూ కనీస మద్దతు ధరలు లభించక రాష్ట్రంలో రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడు పట్టించుకోవడం లేదు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన 2

# ఆపిల్‌ను వెనక్కినెట్టిన మైక్రోసాఫ్ట్

మొదటిపేజీ తరువాయి
కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలలో కనబరుస్తున్న అసాధారణ వృద్ధి మైక్రోసాఫ్ట్‌కు ఈ ఘనతను సాధించిపెట్టింది. శుక్రవారం నాడు అమెరికా స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి మైక్రోసాఫ్ట్ మార్కెట్ క్యాపిటలైజేషన్ (మార్కెట్ విలువ) 3.235 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇదే సమయంలో, ఐఫోన్ తయారీదారు ఆపిల్ మార్కెట్ విలువ 3.07 ట్రిలియన్ డాలర్ల వద్ద ముగిసింది. దీంతో టెక్ ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ అగ్రపీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ జాబితాలో ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియా 2.76 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో మూడో స్థానంలో నిలిచినట్లు 'ది ఇన్ఫర్మేషన్' న్యూస్‌లెటర్ నివేదించింది. గత గురువారం విడుదలైన మార్చి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించిపోవడంతో మైక్రోసాఫ్ట్ షేర్లు భారీగా పెరిగాయి. తమ క్లౌడ్ సేవలు, ఏఐ ఉత్పత్తులకు డిమాండ్ స్థిరంగా కొనసాగుతోందని కంపెనీ సీఈఓ పెట్టుబడిదారుల సమావేశంలో హైలైట్ చేశారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌పై మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మకంగా దృష్టి సారించడంపై పెట్టుబడిదారులలో విశ్వాసం పెరుగుతోందని ఈ ఏడాది కంపెనీ షేర్ల పనితీరు సూచిస్తోంది. 2015 అక్టోబర్‌లో కూడా అజూర్ క్లౌడ్ వ్యాపారం ఆదాయం రెట్టింపు కావడంతో మైక్రోసాఫ్ట్ షేర్లు 10 శాతం పెరిగిన విషయాన్ని ఇన్వెస్టోపీడియా గుర్తుచేసింది.

# నవ్వులపాలైన పాక్..!

మొదటిపేజీ తరువాయి
సమయంలో పాక్ సైన్యం క్షిపణి పరీక్ష చేసింది. బాలిస్టిక్ మిస్సైల్‌ను పరీక్షించినట్టు పాక్ సైన్యం ప్రకటించింది. దీనిని ముమ్మాటికి కవ్వింపు చర్యగానే భావిస్తునట్టు భారత్ స్పష్టం చేసింది. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఈ మిస్సైల్ ఛేధిస్తుంది. ఖండాంతర క్షిపణులు తమ దగ్గర ఉన్నాయని భారత్‌కు సందేశం పంపే ప్రయత్నం చేస్తోంది పాకిస్తాన్. భూతలం నుంచి భూతలం మీద ఉన్న టార్గెట్లను ఈ మిస్సైల్ ఛేధిస్తుంది. గతంలో ఈ క్షిపణిని పలుమార్లు పాకిస్తాన్ ఆధునీకరించింది. 2000 కిలోమీటర్ల వరకు ఉన్న లక్ష్యాలను ఈ మిస్సైల్ ఛేధిస్తుందని గొప్పలు చెప్పుకుంటోంది పాకిస్తాన్. పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భయాందోళనలకు గురైన పాకిస్తాన్ ఇప్పుడు క్షిపణి పరీక్షల పేరుతో తన డొల్ల సైనిక శక్తిని ప్రదర్శిస్తోంది. శనివారం(మే 3) పాకిస్తాన్ ఉపరితలం నుండి ఉపరితలానికి అబ్దాలి క్షిపణి శిక్షణ ప్రయోగాన్ని నిర్వహించింది. ఎక్సర్‌సైజ్ సింధు కింద నిర్వహించిన ఈ పరీక్షను ఇస్లామాబాద్ ఒక పెద్ద విజయంగా అభివర్ణించింది. కానీ వాస్తవం ఏమిటంటే అబ్దాలి గరిష్ట పరిధి కేవలం 450 కిలోమీటర్లు మాత్రమే, ఇది లాహోర్ నుండి పెషావర్ వరకు చేరుకోలేదు. కానీ ఇస్లామాబాద్ వరకు మాత్రమే వస్తుంది. వాస్తవానికి, లాహోర్ నుండి పెషావర్ దూరం 521 కిలోమీటర్లు, ఇస్లామాబాద్ దూరం కేవలం 378 కిలోమీటర్లు. అటువంటి పరిస్థితిలో, ఈ క్షిపణి లాహోర్ నుండి ఇస్లామాబాద్ వరకు ఉన్న దూరాన్ని మాత్రమే అధిగమించగలదు.

# పాక్‌పై భారత్ ఎకనామిక్ సర్జికల్ స్ట్రయిక్

భావిస్తోంది. పాకిస్తాన్ దిగుమతులపై నిషేధం విధించారు. ఈ నిషేధం అన్ని వస్తువులకు , ఉత్పత్తులకు వర్తిస్తుందని కేంద్రం స్పష్టం చేసింది. దిగుమతులతోపాటు, గూడ్స్ ట్రాన్సిట్‌పై కూడా నిషేధం విధించారు. జాతీయ భద్రతను దృష్టిలో పెట్టుకుని కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఎలాంటి మినహాయింపులు కావాలన్నా ముందస్తు అనుమతులు తీసుకోవాలని వాణిజ్య శాఖ స్పష్టం చేసింది. పాకిస్తాన్‌పై భారత్ ఆంక్షల పర్వం కొనసాగుతోంది. భారత నౌకాశ్రయాల్లోకి పాకిస్తాన్ నౌకలు రాకుండా నిషేధం విధించారు. అదే విధంగా భారత నౌకలు పాక్ పోర్టుల్లోకి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్రం ప్రకటించింది. పహల్గామ్ దాడికి పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా కౌంటర్ ఇస్తోంది భారత్. పహల్గామ్‌లో ఉగ్రదాడికి దిగిన పాకిస్తాన్ సంగతి చూడాలని కేంద్రం డిసైడ్ అయింది. ఇందులోభాగంగా, ఇప్పటికే పాక్ జాతీయులను భారత్ విడిచి వెళ్లిపోవాలని కేంద్రం ఆదేశించింది. అంతేగాకుండా, పాక్ గగనతలాన్ని వాడుకోకూడదని నిర్ణయించింది. ఈ క్రమంలోనే వాణిజ్యపరమైన కఠిన నిర్ణయాలను కూడా కేంద్రం తీసుకుంది. పాకిస్తాన్‌కు వరుస షాకులిస్తోంది భారత్. పాకిస్తాన్‌కు పోస్టల్ సర్వీసెస్‌ను నిలిపివేశారు. పాక్‌కు మెయిల్స్‌తో పాటు , పార్సిల్‌పై నిషేధం విధించారు. పాకిస్తాన్ వెబ్‌సైట్లపై బ్యాన్ విధించారు.

# ఆ ఉగ్రవాదుల్ని వదిపెట్టం

తెలిసిందే. ఉగ్రమూకల కాల్పుల్లో మొత్తం 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఏప్రిల్ 22వ తేదీన జరిగిన ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసు

మొదటిపేజీ తరువాయి
చేశారని, అది చేయించింది ఎవరు, చేసింది ఎవరో కూడా అందరికీ తెలుసని అన్నారు. ఈ దుర్ఘటనను ప్రపంచమంతా ఖండించిందని, కానీ ట్రంప్ మాత్రం మిలియన్ల డాలర్లు తీసుకొని సౌదీని కాపాడారని ఆరోపించారు. రాజకీయాల్లో డబ్బుతో ఎవరినైనా కొనేసే కుట్రలు చేస్తున్నారని, ఆ చట్టాన్ని కూడా డబ్బుతో కొనేస్తున్నారని విమర్శించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతూ, రష్యా ఆక్రమించిన 20 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని రష్యాకు ఇచ్చేయాలని ట్రంప్ మాట్లాడుతున్నారని, దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ట్రంప్ ప్రకారం చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని చైనాకు ఇచ్చేయాలా అని ప్రశ్నించారు. ఆ విషయానికి వస్తే చైనా ఆక్రమించిన హాంకాంగ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ ప్రాంతాలను కూడా ఆ దేశానికే ఇచ్చేయాలా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మరోసారి వీధికుక్కలు అలజడి

మొదటిపేజీ తరువాయి
విహారం చేశాయి. నాలుగేళ్ల బాలుడిని చుట్టుముట్టి కరిచి.. పీక్కుతిన్నాయి.. దీంతో ఆ చిన్నారి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు ఈ దారుణ ఘటన బేతంచెర్ల హనుమాన్ నగర్ కాలనీలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమాన్‌నగర్ కాలనీలో హుస్సేన్ బాషా, ఆశ దంపతులు నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. అయితే చిన్న కుమారుడు నాలుగేళ్ల మొహిద్దీన్ శుక్రవారం సాయంత్రం మరో బాలుడితో కలిసి ఆడుకుంటున్నాడు.. ఇంటి సమీపంలోనే వారిద్దరూ ఆడుకుంటూ ఉన్నారు. ఇదే క్రమంలో వీధి కుక్కల గుంపు వారిపై దాడికి యత్నించింది.. దీంతో వారిద్దరూ పరుగెత్తారు అయినప్పటికీ.. నాలుగు సంవత్సరాల మొహిద్దిన్.. శునకాల దాడికి గురయ్యాడు. శునకాలు ఒకేసారి దాడి చేసి తీవ్రంగా రక్కేశాయి. దీంతో తీవ్ర గాయాలతో బాలుడు అక్కడికక్కడే మరణించాడు అయితే చిన్నారి మృతితో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి
పనితీరు, అవసరాల ఆధారంగా ఈ కాంట్రాక్టు కాలాన్ని భవిష్యత్తులో పొడిగించే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఈ యంగ్ ప్రొఫెషనల్స్ పనిచేయాల్సి ఉంటుంది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంబీఏ లేదా ఏదైనా పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) డిగ్రీని కలిగి ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 60,000 చొప్పున వేతనం చెల్లించనున్నట్లు ప్రభుత్వం నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. వయోపరిమితి విషయానికొస్తే, 2025 మే 1వ తేదీ నాటికి అభ్యర్థి వయసు 40 ఏళ్లు మించకూడదని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ విధానంలో మే 13వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్హతలు, రాత పరీక్ష, ఇంటర్వ్యూలను ప్రామాణికంగా తీసుకుంటారని ప్రభుత్వం తెలిపింది.

# కూటమి ప్రభుత్వంపై శైలజానాథ్ ఫైర్

మొదటిపేజీ తరువాయి
ప్రాంతీయ అసమానతలను మరింత పెంచుతున్నారని ఆయన మండిపడ్డారు. అసలు నిర్మాణమే జరుపుకోని అమరావతికి పునర్ నిర్మాణం ఏంటని ప్రశ్నించారు. గతంలో గ్రాఫిక్స్‌తో ఊదరగొట్టిన చంద్రబాబు ప్రభుత్వం, ఐదేళ్లలో తాత్కాలిక భవనాలు తప్ప రాజధానిలో ఒక్క శాశ్వత నిర్మాణం చేపట్టలేదని శైలజానాథ్ ఎద్దేవా చేశారు. రైతుల నుంచి బలవంతంగా లాక్కున్న 34 వేల ఎకరాలను బీడుగా మార్చి, ఇప్పుడు మళ్లీ 44 వేల ఎకరాలు సేకరిస్తామని, రైతులు ఇవ్వకపోతే 'కష్టంగానైనా' తీసుకుంటామని మంత్రి నారాయణ బెదిరించడం దారుణమని అన్నారు. "ఒకపక్క బస్టాండ్ కట్టడానికి డబ్బుల్లేవంటారు.. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం పక్కనే ఉండగా, మళ్లీ అమరావతిలో ఎయిర్‌పోర్ట్ ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు. "దేశంలో జాతీయ రహదారి కిలోమీటరు నిర్మాణానికి సగటున రూ. 20 కోట్లు ఖర్చవుతుంటే, అమరావతిలో మాత్రం కిలోమీటర్‌కు ఏకంగా రూ. 59 కోట్లు ఎలా ఖర్చవుతుంది? ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి పోతోంది?" అని శైలజానాథ్ నిలదీశారు. ఈ పనులకు టెండర్లు పిలవకుండా, కావాల్సిన వారికి నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టడం వెనుక భారీగా కమీషన్ల బాగోతం నడుస్తోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. అమరావతి ముంపు ప్రాంతమని, అందుకే రూ. 1100 కోట్లతో వరద నివారణ పనులు చేపట్టకపోతే రుణాలు ఇవ్వమని బ్యాంకులు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంటే, తెలిసీ ముంపు ప్రాంతంలో రాజధాని కట్టడానికి వేల కోట్లు తగలేస్తున్నారని విమర్శించారు. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివృద్ధిని గాలికొదిలేసి, తెచ్చిన అప్పులన్నీ అమరావతికే ఖర్చు చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. తాము చేసిన ఆరోపణల్లో నిజం లేకపోతే, ప్రభుత్వం ఆధారాలతో సహా బయటపెట్టాలని ఆయన సవాల్ విసిరారు.

# రైతుల కష్టాలు పట్టవా?

మొదటిపేజీ తరువాయి
పెట్టుబడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు. మీరు, మీ మంత్రులు, యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తికూడా చూడకపోవడం ధర్మమేనా? మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశెనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు. ఇది న్యాయమేనా? చంద్రబాబు గారూ... మిర్చి విషయంలో కూడా మీరు రైతులను నమ్మించి మోసం చేశారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు. క్వింటాలు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా, ఒక్క రైతు నుంచి కాని, ఒక్క ఎకరాకు సంబంధించి కాని, ఒక్క క్వింటాల్ గాని కొనకుండా అన్నం పెట్టే రైతులకు సున్నం రాశారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు పెట్టి, ఐదేళ్లలో రూ.7,796 కోట్లు ఖర్చుచేశాం. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నాం. మీరు కొత్తగా ఏమీ చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా? పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు కేటాయించడం దారుణం కాదా? ఇందులో కూడా కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టిన దాఖలాలు ఉన్నాయా?

# పుష్ప సీన్ తరహాలో స్మగ్లింగ్

మొదటిపేజీ తరువాయి
చేజింగ్‌లో సక్సెస్ అయ్యారు. క్యాబేజీ మాటున లారీలో తరలిస్తున్న 84 ఎర్రచందనం దుంగలను, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలు 2.25 టన్నులు ఉన్నట్టు అధికారులు తెలిపారు. బహిరంగ మార్కెట్లో వీటి విలువ దాదాపు రెండు కోట్ల పైనే ఉంటుందని అంచనా. ఈ సందర్భంగా కడప డిఎఫ్ వినీత్ కుమార్ ఒంటిమిట్ట అటవీశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. 84 ఎర్రచందనం దొంగలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన వెల్లడించారు. మినీ లారీలో స్మగ్లర్లు వదిలేసిన మొబైల్ ఫోన్లు ఆధారంగా నిందితులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో పరారైన పీలేరు జిల్లా రేగళ్లకు చెందిన మురళి కోసం విస్తృతంగా గాలిస్తున్నట్లు తెలిపారు. యువత ఎర్రచందనం అక్రమ రవాణాలో చిక్కుకొని విలువైన జీవితాలను నాశనం చేసుకోకుండా ఉండాలని ఆయన సూచించారు.

## కార్డియాలజీ విభాగం లో నూతన బెడ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**– దాత డాక్టర్ విజయ కృష్ణారెడ్డి రెడ్డిని అభినందించిన జిల్లా కలెక్టర్**





మంగళం కర్నూలు : కర్నూలు సర్వ జన ఆస్పత్రి కార్డియాలజీ విభాగం లో 30 నూతన బెడ్లను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా శనివారం ప్రారంభించారు. గతంలో కార్డియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా పనిచేసిన స్వర్గీయ డా.రామకృష్ణారెడ్డి కుమారుడు డా.విజయ కృష్ణారెడ్డి పది లక్షల రూపాయల తో కార్డియాలజీ విభాగానికి ఆధునిక సౌకర్యం గల 30 బెడ్స్ ను బహూకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా పేస్ మేకర్ వేయించుకున్న రోగులు, సర్జరీ లు చేయించుకున్న వారు మరియు గుండె సంబంధిత చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి పరామర్శించారు..వారికి జరిగిన ఆపరేషన్, అందుతున్న చికిత్స వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ చంద్రశేఖర్ రోగులకు అందిస్తున్న చికిత్స, అందుతున్న వైద్యసేవల వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. తదుపరి కార్డియాలజీ విభాగం క్యాత్ లాబ్ లో జరుగుతున్న యాంజియోగ్రామ్ సర్జరీని జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ సర్జరీ చేస్తున్న విధానాన్ని మానిటర్లో చూపించి కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ సీతారాములు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా



మనగళం, కర్నూలు : వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ సెక్రెటరీగా నియమితులైన తిప్పాయపల్లె హరనాథ్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాం భూపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కాటసాని మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి పదవులు వస్తాయన్నారు. పార్టీ బలోపేతం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు.

# మే 20న జరుగు దేశవ్యాప్త హర్తాల్ను జయప్రదం చేయండి.

**– ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి పిలుపు.**




మనగళం కర్నూలు : రైతులు పండించిన పంటలకు మద్దతు ధరలు ఇవ్వాలి,రాష్ట్ర ప్రభుత్వం రూ. 20,000 లు పెట్టుబడి సాయం హామీ అమలు చేయాలో నూతన కౌలు చట్టం , ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలని కోరుతూ మే 20న గ్రామాలలో, మండలాలలో ప్రదర్శనలు, రాస్తారోకోలు, నిర్వహించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏపీ రైతుసంఘం జిల్లకమిటి స్థానిక కార్మిక కర్షక భవన్ లో జిల్లా అధ్యక్షులు వెంకటేశులు అధ్యక్షతన జరిగిన సమావేశములో రాష్ట్రకార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ 2014 సంవత్సరం ఎన్నికల సందర్భంగా తమకు అధికారం ఇస్తే అన్ని పంటలకు మద్దతు ధరలు అమలు చేస్తామని, 2020 వ సంవత్సరానికంతా రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చి బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చి. 11 సంవత్సరాలు అయిన బిజెపి, నరేంద్రమోడీ పాలనలో రైతుల ఆదాయం రెట్టింపు కాలేదు, సరికదా రైతులు అప్పుల పాలు అయ్యే, ఆత్మహత్యలు పెరిగి, ప్రభుత్వం అనుసరించిన రైతు వ్యతిరేక విధానాలతో గడిచిన 10 సంవత్సరాలలో 4 లక్షల మందికి పైగా రైతులు, కూలీలు ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతు కేంద్రంగా ఉన్న వ్యవసాయాన్ని కార్పొరేట్ కంపెనీల గుప్పిట్లోకి మార్చేందుకు నరేంద్రమోడీ ప్రభుత్వం 2020 వ సంవత్సరంలో తెచ్చిన 3 నల్ల వ్యవసాయ చట్టాలను భారత రైతాంగం 13 నెలలకు పైగా అశేష త్యాగాలతో వీరోచితంగా పోరాడి నరేంద్రమోడీ ప్రభుత్వ మెడలు వంచి రద్దు చేయించ గలిగింది. కానీ నరేంద్రమోడీ, బిజెపి ప్రభుత్వం అవే చట్టాలను డిజిటల్ అగ్రిమిషన్, నేషనల్ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్, బహుళ సహకార సంస్థల చట్టం పేర్లతో అమలు చేస్తూ చిన్న, సన్నకారు, మధ్యతరగతి రైతులను కార్పొరేట్ కంపెనీల గొడుగు క్రిందకు తెస్తున్నది. ఇది దొడ్డిదోవన 3 నల్ల వ్యవసాయ చట్టాలను అమలు చేయడమే. అదే జరిగితే రైతుకు ఏ మాత్రం రక్షణ ఉండదు. వ్యవసాయం మొత్తం అదాని, అంబాని, ఐటీసి, వాల్మార్ట్ వంటి వ్యవసాయ కార్పొరేట్ కంపెనీల పరం చేస్తున్నారు రైతులను భూమినుండి దూరం చేయబడుతున్నారు

ఎన్నికల హామీలను నెరవేర్చని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు ధరల చట్టం తెస్తామని, వ్యవసాయాన్ని కాపాడతామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని రైతులకు పెట్టుబడి సాయం గా రూ. 20,000/- లు ఇస్తామని తెలుగుదేశం, చంద్రబాబు ఎన్నికలలో హామీ ఇచ్చారు. కానీ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేశాయి. కౌలు రైతుల కొరకు నూతన కౌలు చట్టం తెస్తామని రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సర కాలంగా ఊరిస్తోంది తప్ప ఆచరణలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. కేంద్ర ప్రభుత్వం కౌలురైతులను అసలు గుర్తించడమే లేదు.

వేసవిలో వలసల నుండి కాపడుతూ గ్రామీణ పేదలకు ధైర్యం కల్పిస్తున్న ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గిస్తు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నది.

– కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక విధానాలకు వ్యతిరేకంగా మే 20వ తేది కార్మికులు చేస్తున్న దేశావ్యాపిత సమ్మెకు మద్దతుగా రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు గ్రామ, మండల కేంద్రాలలో ర్యాలీలు, ప్రదర్శనలు, రాస్తారోకోలు వంటి వివిధ రూపాలలో నిరసనలకు పిలుపు ఇచ్చాయి. వాటిలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై వత్తిడి తీసుకురావలసిందిగా పిలుపు ఇస్తున్నాము.

– సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి %+%.రామకృష్ణ మాట్లాడుతూ

గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో నరేంద్రమోడీ నాయకత్వంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలలో కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా అదాని, అంబాని లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా పాలన చేస్తున్నది. స్వతంత్రనీకి ముందే బ్రిటిష్ వలసపాలనా కాలంలోనే కార్మికులు పోరాడి సాధించుకొన్న హక్కులను రద్దుచేసి 4 లేబర్ కోడ్లు తెచ్చింది. కార్పొరేట్ కంపెనీలకు కార్మికులను కట్టుబానిసలుగా మార్చుతున్నది.

డిమాండ్స్

1. రైతులు పండించే అన్ని పంటలకు సి2రా50% ప్రాతిపదికన కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలకు చట్టం చేయాలి.
2. ఎరువులు, విత్తనాలు, డీజిల్, వ్యవసాయ పనిముట్ల ధరలు తగ్గించాలి. వ్యవసాయంలో ప్రభుత్వ పెట్టుబడి పెంచాలి.
3. రూ. 2.00 లక్షల వరకు రైతుల బ్యాంకు రుణాలు రద్దుచేయాలి.
4. రాష్ట్ర ప్రభుత్వం రూ. 20,000/-లు అన్నదాత పెట్టుబడి సాయం తక్షణమే రైతుల ఖాతాలలో వేయాలి.
5. రాష్ట్రంలో మిర్చి, పొగాకు, పత్తి, మినుములు, జొన్నలు, కందులు, శనగలు, టమోటా, ఉల్లి వంటి అన్ని పంటలను మద్దతు ధరలు అమలు చేయాలి. రైతుల నుండి కొనుగోలుకు ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి. వ్యాపారుల మోసాల నుండి రైతులకు రక్షణ కల్పించాలి.
6. రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు నూతన కౌలు చట్టం చేయాలి. అన్ని రైతు సంక్షేమ పథకాలు కౌలు రైతులకు వర్తింప చేయాలి.
7. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి. రోజు కూలీ 600/- లకు, 200 లకు పని దినాలు పెంచాలి.
8. కార్మికులను కట్టుబానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్లను రద్దుచేయాలి.
9. వెనుకబడిన ప్రాంతాలలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి, కరువు నుండి కాపాడాలి.
10.రాష్ట్ర ప్రభుత్వం సోలార్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపులను రద్దుచేయాలి. సోలార్ కంపెనీల నుండి రైతుల భూములను కాపాడాలి.
11. సెకితో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకొన్న విద్యుత్ ఒప్పందం రద్దు చేసుకోవాలి. కరెంటు చార్జీలు తగ్గించాలి. ఇళ్లకు, వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు పెట్టొద్దు.
12. పాల రైతులకు పాల సేకరణ ధర లీటర్ కు 10 రూపాయలు పెంచాలి. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సి హనుమంతు జిల్లా ఉపాధ్యక్షులు కోటకొండ సూరి జిల్లా నాయకులు గొందిపర్ల మాజీ సర్పంచ్ జి. ఆంజనేయులు, హొలగుంద వెంకటేశ్వర్లు, పాలకుర్తి గిడ్డయ్య, పత్తికొండ సిద్దయ్య గౌడ్, క్రిష్ణగిరి మార్కండేయులు, ఆదోని అయ్యప్ప, ఆలూరు ఈరన్న, హొ లగుంద రవికుమార్, ఉల్చాల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# కార్డియాలజీ విభాగం లో నూతన బెడ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**– దాత డాక్టర్ విజయ కృష్ణారెడ్డి రెడ్డిని అభినందించిన జిల్లా కలెక్టర్**



మనగళం కర్నూలు : కర్నూలు సర్వ జన ఆస్పత్రి కార్డియాలజీ విభాగం లో 30 నూతన బెడ్లను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా శనివారం ప్రారంభించారు. గతంలో కార్డియాలజీ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గా పనిచేసిన స్వర్గీయ డా.రామకృష్ణారెడ్డి కుమారుడు డా.విజయ కృష్ణారెడ్డి పది లక్షల రూపాయల తో కార్డియాలజీ విభాగానికి ఆధునిక సౌకర్యం గల 30 బెడ్స్ ను బహూకరించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా పేస్ మేకర్ వేయించుకున్న రోగులు, సర్జరీ లు చేయించుకున్న వారు మరియు గుండె సంబంధిత చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి పరామర్శించారు..వారికి జరిగిన ఆపరేషన్, అందుతున్న చికిత్స వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ రోగులకు అందిస్తున్న చికిత్స, అందుతున్న వైద్యసేవల వివరాలను జిల్లా కలెక్టర్ కు వివరించారు. తదుపరి కార్డియాలజీ విభాగం క్యాత్ లాబ్ లో జరుగుతున్న యాంజియోగ్రామ్ సర్జరీని జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ సర్జరీ చేస్తున్న విధానాన్ని మానిటర్లో చూపించి కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ సీతారాములు, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

# బి టాక్స్ నిరూపిస్తే రాజీనామా చేస్తా




మనగళం, నంద్యాల : నియోజకవర్గంలో తాను బి టాక్స్ వసూలు చేస్తున్నట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తానని ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శనివారం నంద్యాల టిడిపి జిల్లా కార్యాలయంలో భూమా అఖిలప్రియ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేను బి ట్యాక్స్ వసూలు చేస్తున్నానని ఓ పత్రికలో రాసిన వార్తలను వైసీపీ నాయకులు నిరూపిస్తే ఇప్పుడే రాజీనామా చేస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు.తనపై చేసిన ఆరోపణల పై తాను చర్చకు సిద్ధం వైసీపీ వాళ్ళు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. ఆళ్ళగడ్డ లో నేరాలు ఘోరాలు జరుగుతున్నట్లు ఒక పత్రికలో కథనం రాశారని, చికెన్ గురించి ఆవాస్తవాలు రాస్తే నిజాలు ఆళ్ళగడ్డ ప్రజలకు తెలీదా అని ప్రశ్నించారు. తమకు ఓట్లు వేసినవాళ్ళకు తెలీదా అంటూ ప్రశ్నించారు. అహోబిలంలో నిర్మాణాలు చేయాలి అంటే పంచాయితీ తీర్మానం ఉండాలని, పంచాయితీ కి సర్పంచ్ వైసీపీ వాళ్ళు ఉన్నపుడు అవినీతి ఎవరు చేస్తున్నట్లు మీరే చెప్పాలన్నారు. ఇప్పుడే అహోబిలం లో ఇల్లీగల్ గా ఎవరు నిర్మించారో అన్ని కూల్చడానికి తాను సిద్ధమని, వైసీపీ వాళ్లు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. అక్రమంగా ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు ఎక్కడైతే ఉన్నాయో అన్ని కూల్చివేస్తామన్నారు. అక్రమ నిర్మాణాలను వైసీపీ హయాంలోని జరిగాయి. ఇందిరమ్మ కాలనీ లేదు ఇందిరమ్మ ఇళ్ళ లో ఇంద్రభవనం అని రాశారు. సింహాచలం అప్పన్న దేవాలయంలో గోడ కూలిపోయిన దానికి చంద్రబాబు కు ఏమి సంబంధమని ప్రశ్నించారు. వైసిపి నాయకులు తెలియకుండా మాట్లాడుతున్నారన్నారు. వైసీపీ నాయకులు అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. వైసీపీని ప్రజలు నమ్మేస్తితిలో లేరని ఆమె అన్నారు.

# పందులను నగరానికి దూరంగా పోషించాలి

**– నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**
**– జిల్లా మానిటరింగ్ కమిటీ రెండో సమావేశం**

మనగళం, కర్నూలు :రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన ఉత్తర్వులు, రాష్ట్ర ప్రభుత్వ జీవో సంఖ్య 323 ప్రకారం పందులను నగర పరిధిలో పోషించేందుకు వీల్లేదని, వాటిని నగరానికి 5 కిలోమీటర్ల దూరంలో పోషించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు యజమానులకు స్పష్టం చేశారు. శనివారం పందుల పెంపకపుదారులతో స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ మందిరంలో జిల్లా మానిటరింగ్ కమిటీ కన్వీనర్, నగరపాలక కమిషనర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పందులను పోషించడం వల్ల పర్యావరణానికి హాని చేస్తాయని, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని నగరానికి దూరంగా పందులను పోషించేలా చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల, రాష్ట్ర ప్రభుత్వ జీవో 323 మార్గదర్శకాలను అమలు పరిచేందుకు జిల్లా కలెక్టర్ జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్లూరు మండలం బస్తిపాడు గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 362 లేదా 552 నందు 4.15 ఎకరాల స్థలం కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఆ భూములను పందుల పెంపకపుదారులు పరిశీలించి ఏదైనా ఒక స్థలం ఎంపిక చేయాలని కోరారు. అనంతరం అందులో సదుపాయాలు ఏర్పాటు చేస్తామని, నగరంలోని పెంకపుదారులు పందులను అక్కడికి తరలించాలని కోరారు. పందుల పెంపకపుదారులు ఆ వృత్తిని వదిలిస్తే ఇంకా మంచిదని, వారికి ప్రత్యామ్నాయంగా మెరుగైన స్వయం ఉపాధి అవకాశాలకు, ప్రభుత్వ పథకాల సబ్సిడీలు వర్తింపజేసేందుకు కృషి చేస్తామని కమిషనర్ వెల్లడించారు.

కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి.శ్రీనివాస్, అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి యల్.భాస్కర్, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం.నాగశివలీల, పంచాయతీరాజ్ శాఖ డియల్పిఓ టి.లక్ష్మి, కర్నూలు రూరల్ తహశీల్దార్ ఏ.వి. రమేష్ బాబు, కర్నూలు రెవెన్యూ డివిజనల్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వేణుగోపాల్ రావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ ఎం. కృష్ణ, ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ యన్.గంధిరెడ్డి, గూడూరు నగర పంచాయతీ కమిషనర్ ఏ.వి. రమేష్ బాబు, నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి.మల్లన్న, టు టౌన్ ఎస్ఐ బి.మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

**– జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్**



మనగళం, నంద్యాల :ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వుందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటివరకు 5000 మెట్రిక్ టన్నుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తర్వాతనే జొన్నలు అన్లోడింగ్ కి తీసుకొచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండా జొన్నలు తీసుకొస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్ మరియు పొలం పాస్ బుక్ ను కచ్చితంగా తీసుకురావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెన్సీ వారికి ఇచ్చి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వెహికిల్స్ ని అన్లోడింగ్ గోడౌన్ కి తీసుకొని వచ్చి రెండు మూడు రోజులు నిరీక్షించవద్దని జేసీ తెలిపారు. రైతులెవ్వరు అపోహలకు గురికావద్దని, నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న ప్రతి రైతు జొన్నలను కొనుగోలు చేస్తామని జేసీ వివరించారు.

# నీట్ పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**– భద్రత ఏర్పాట్లు తీసుకోవలసిన చర్యలపై పోలీసు అధికారులకు దిశానిర్ధేశం**



మనగళం, నంద్యాల :నంద్యాల జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా నేడు నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష జరుగనున్న సంధర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీసు అదికారులను ఆదేశించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష జరుగనున్న కేంద్రాలను అనగా గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల, జూనియర్ కళాశాల మొదలగు పరీక్షా కేంద్రాలను నేడు సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నంద్యాల జిల్లాలో నీట్ పరీక్ష రాసేందుకు సుమారు 1172 అభ్యర్థులు పాల్గొననున్నారు. నంద్యాల పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సమయానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షలు ముగిసిన వరకు తెరవడానికి వీలులేకుండా చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులను నిర్దేశించిన సమయంలోపు మరియు పరీక్షా కేంద్రంలో పలికి వెళ్లే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలన్నారు. సెల్ఫోన్లు,స్మార్ట్ వాచెస్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున అభ్యర్థులను మరియు అక్కడ విధుల్లో ఉన్న సిబ్బంది మినహా ఇతరులను అనుమతించరాదని సూచించారు. అవసరమైతే పరీక్షా కేంద్రాల చుట్టుప్రక్కల డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఆర్డీవో విశ్వనాధ్ గారు, తాసిల్దార్ ప్రియదర్శిని గారు,నీట్ కోఆర్డినేటర్ సత్యనారాయణ గారు పాల్గొన్నారు.

# చైన్ స్నాచర్లు అరెస్ట్




మనగళం, నంద్యాల: గత నెల 30 న ఎన్జీవో కాలనీలో నడుచుకుని వెళ్తున్న పద్మావతి అనే మహిళ మెడలోని తాళిబొట్టు చైన్ ను లాక్కుని వెళ్లిన ముగ్గురు చైన్ స్నాచర్లను టూ టౌన్ సిఐ ఇస్మాయిల్ నేతృత్వంలో ఎస్సై సుధాకర్ రెడ్డి, సిబ్బంది శనివారం అరెస్ట్ చేశారు. రుద్రవరం కు చెందిన చిటికెల ఫ్రాన్సిస్, యన్నం రవితేజ, కొమ్మాలపాటి చార్లెస్ లు ముఠాగా ఏర్పడి పద్మావతి మెడలోని బంగారు గోలుసును లాక్కోని వెళ్లారు. మహిళ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీఐ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గాలిస్తుండగా మున్సిపల్ కార్యాలయం వెనుక ఉన్న శ్రీ చైతన్య పాఠశాల వద్ద ముగ్గురు నిందితులు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకున్నారు. కేసులో ప్రత్యేక ప్రతిభ చూపిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందించారు.

# సంపాదకీయం

కొత్త పుంతలుతొక్కుతున్న అబద్ధాలు

నీ స్నేహితులను చూస్తే నువ్వెలాంటి వాడివో తెలుస్తుందన్నది ఒక లోకోక్తి. అనేక దేశాల నేతలు డోనాల్డ్ ట్రంప్ తమ జిగినీ దోస్తు అని చెప్పుకోవటం, చెట్టపట్టాల్ వేసుకొని తిరగటం తెలిసిందే. ట్రంప్ దాదాపు ప్రతి రోజూ ఎక్కడో అక్కడ మీడియాతో మాట్లాడితే, నోరు విప్పేది లేదని మోడీ భీషణ ప్రతిజ్ఞ చేసినట్టు వ్యవహరిస్తారు! ట్రంప్ పచ్చి అబద్ధాల కోరు అని చైనా తాజాగా చెబుతోంది, ఒక్క చైనాయే కాదు, అమెరికా మీడియా సైతం గతంలోనూ ఇప్పుడూ అదే చెబుతోంది. రోజూ ఎన్ని అసత్యాలు, తప్పుడు సమాచారం చెబుతున్నదీ లెక్కలు తీయటం ఒక పనిగా మారింది. తాజా అబద్ధం ఏమిటంటే చైనా అధ్యక్షుడు తనతో మాట్లాడినట్లు ట్రంప్ చెప్పాడు. ఎప్పుడు అంటే అవన్నీ మీకెందుకు మూడు నాలుగు వారాల్లో పన్నుల మీద అమెరికా ఒప్పందం చేసుకుంటుంది అన్నాడు. పన్నుల నుంచి వెనక్కు తగ్గుతున్నట్లు చైనా సంకేతం పంపింది, పూర్తి విజయం నాదే అని కూడా చెప్పుకున్నాడు. పన్నుల గురించి అమెరికాతో ఎలాంటి సంప్రదింపులు, చర్చలు జరగటం లేదని చైనా విదేశాంగ, వాణిజ్య మంత్రిత్వ శాఖలు స్పష్టం చేశాయి. అమెరికా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించాయి. ఇక ట్రంప్ అసత్యాలు, వక్రీకరణల విషయానికి వస్తే రెండోసారి పదవీ స్వీకారం చేసిన రోజే 20 అబద్ధాలు చెప్పినట్లు మీడియా విశ్లేషించింది. తొలి నాలుగేళ్ల పదవీ కాలంలో 30,573 అబద్ధాలు చెప్పినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక వెల్లడించింది. తొలి వంద రోజుల్లోనే 492 అబద్ధాలు, 2020లో ఓటింగ్‌కు ముందు నవంబరు రెండవ తేదీన ఒక్క రోజే 503 అవాస్తవాలు చెప్పి ఓటర్లను ఆకట్టుకొనేందుకు చూసినట్లు ఆ పత్రిక పేర్కొన్నది. నిజంగా ఒక రాజకీయ నేత అలా మాట్లాడతారా అన్న అనుమానం ఉంటే ట్రంప్, అతగాడి స్నేహితులను చూడాల్సిందే.

ట్రంప్ నోటి నుంచి సగటున రోజుకు 21 తప్పుడు సమాచారం లేదా అబద్ధాలు వెలువడినట్లు తేలింది. తొలి ఏడాదిలో రోజుకు సగటున ఆరు, రెండో ఏడాది 14, మూడో ఏడు 22, నాలుగో సంవత్సరం 39 చొప్పున, అంటే పదవీ కాలం ముగిసే వ్యవధి దగ్గరపడిన కొద్దీ అబద్ధాలు పెరిగాయి. న్యూయార్క్ విశ్వవిద్యాలయంలోని జర్నలిజం సంస్థ ఏకంగా ట్రంప్ అబద్ధాల సమాచార కేంద్రాన్నే ఏర్పాటు చేసింది. రెండోసారి తొలి రోజే రెండు ప్రసంగాలలో 20 అబద్ధాలతో ప్రారంభం అయిన తీరు చూస్తే నాలుగేళ్లలో గత రికార్డును బద్దలు కొట్టేందుకు ఎంతో కాలం పట్టదనిపిస్తోంది. ఒక ప్రధానిగా నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ఎవరికైనా అభినందనలు తెలపటం ఒక సంప్రదాయం, కానీ అబద్ధాల కోరు ట్రంప్‌ను నా స్నేహితుడు అంటూ మోడీ సందేశాలు పంపారు. వివిధ సందర్భాలలో వర్ణించారు కూడా. రాజకీయాల పుట్టుకతోనే అబద్ధాలు కూడా వెంట వచ్చాయిగానీ ఇటీవలి కాలంలో కొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఎవరు అవునన్నా కాదన్నా వాటికి డోనాల్డ్ ట్రంప్, అతగాడి బాటలో నడిచే వారు నిష్ణాతులుగా మారారు. అతగాడిని చూసి ఉత్తేజం, ఉత్సాహం పొంది ప్రపంచంలో అనేక దేశాల అధ్యక్షులు లేదా ప్రధానులు కూడా సిగ్గూ ఎగ్గూ లేకుండా అవాస్తవాలు, అసత్యాలు, వక్రీకరణలకు పాల్పడుతున్నట్లు కనిపిస్తోంది. రాజకీయ నాయకుడంటే ఒపీనియన్స్ (అభిప్రాయాలు) మారుస్తూ ఉండాలని గురజాడ చురక అంటించారు. ఆయనే ఇప్పుడు బతికి ఉంటే అబద్ధాలు చెప్పని వాడు రాజకీయ నేత కానే కాదని గిరీశం చేత చెప్పించి ఉండేవారు. జర్నలిస్టులు వార్తలను సేకరించే పనిలో భాగంగా నేతల మాటల్లో అబద్ధాలు ఎన్ని ఉన్నాయో ఎత్తి చూపే పని భారం వారి మీద పడిందంటే అతిశయోక్తి కాదు. ఫ్యాక్ట్ చెక్ పేరుతో కొన్ని సంస్థలు ప్రత్యేకంగా సిబ్బందినే నియమించాయి. ట్రంప్ రెండవసారి జనవరి 20న పదవిని చేపట్టి వందవ రోజు పూర్తి చేసుకొనేందుకు ముందుకు పోతున్నాడు. ఈ లోగానే మీడియాను అణచివేసేందుకు కూడా పూనుకున్నాడు. సరిహద్దులు లేని రిపోర్టర్లు అనే సంస్థ పత్రికా స్వేచ్ఛ మీద రాజ్యాంగేతర దాడి ఎలా జరుగుతున్నదో వివరించింది. ఆరోగ్యం, నేరాల వంటి సమాచారం తెలుసుకొనేందుకు వీలు కల్పించే ప్రభుత్వ సంస్థల వెబ్‌సైట్ల నుంచి ఎనిమిదివేల పేజీలను ప్రభుత్వం తొలగించింది. జనాలు, మీడియాకు సమాచారం అందకుండా చేయటం తప్ప ఇది మరొకటి కాదు. ప్రభుత్వం నిర్వహించే 180 రేడియో స్టేషన్లను మూసివేసేందుకు గాను వాటికి అందచేస్తున్న 110 కోట్ల డాలర్ల నిధులు నిలిపివేయాలని పార్లమెంట్‌ను కోరాడు. దీనివలన గ్రామీణ, సుదూర ప్రాంతాల వారికి వాటి సేవలు నిలిచిపోతాయి. ప్రభుత్వ రంగంలోని మీడియాకు ప్రతి ఏటా సగటున ఒక పౌరుడు చెల్లిస్తున్న మొత్తం కేవలం 1.6 డాలర్లు మాత్రమే. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి అధ్యక్ష భవన వార్తలను సేకరించకుండా అసోసియేటెడ్ ప్రెస్(ఏపి) సంస్థ విలేకర్లను నిషేధించారు. మెక్సికో గల్ఫ్ పేరును అమెరికా గల్ఫ్ అని మార్చినప్పటికీ ఆ సంస్థ తన వార్తలో పాత పేరునే వినియోగిస్తుండటమే దీనికి కారణం. ఏప్రిల్ 9న ఒక కోర్టు ఈ నిషేధం ఎత్తివేయాలని ఆదేశించినప్పటికీ ఖాతరు చేయటం లేదు. తన స్వంత సామాజిక మాధ్యమం ట్రూత్ ద్వారా 64 సార్లు మీడియా మీద అవమానకరమైన వ్యాఖ్యలు చేశాడు. 2021 జనవరి ఆరున కాపిటోల్ వద్ద జర్నలిస్టులపై దాడి చేసిన కేసులో శిక్షలు పడిన తన అనుచరులైన 13 మంది గూండాలను క్షమాభిక్ష పేరుతో విడుదల చేశాడు. మీడియా సంస్థలను వేధించేందుకు ఆరు కంపెనీలపై విచారణకు ఆదేశించాడు. ప్రాజెక్టు 2025 పేరుతో ట్రంప్ ఎజెండాకు రూపకల్పన చేసిన బ్రెండన్ కార్, మీడియా నియంత్రణ కమిషన్ చైర్మన్‌ను చేసిన తరువాత ట్రంప్ గురించి విమర్శనాత్మక వార్తలను అందించే సిబిఎస్, ఎబిసి, ఎన్‌బిసి, ఎన్‌పిఆర్, పిబిఎస్, కాలిఫోర్నియా టెలివిజన్‌లపై విచారణ పేరుతో వేధింపులకు పూనుకున్నాడు. నాలుగు సంస్థలపై ట్రంప్ వ్యక్తిగతంగా పరువునష్టం కేసులు వేశాడు. ఇక కమ్యూనిజానికి, తమను వ్యతిరేకించే దేశాల గురించి తప్పుడు ప్రచారం చేసేందుకు అమెరికా ప్రభుత్వం యుఎస్ ఏజన్సీ ఫర్ గ్లోబల్ మీడియా అనే సంస్థను దశాబ్దాల క్రితమే ఏర్పాటు చేసింది. తరువాత మీడియా పెద్ద ఎత్తున విస్తరించి అలాంటి ప్రచారం చేసేందుకు వాటితో పెద్దగా అవసరం లేకపోయింది. అందుకే అది నిర్వహించే రేడియో, టీవీ సేవలను నిలిపివేయాలని ప్రభుత్వం నిధులను నిలిపివేసింది. విలేకర్లను సెలవుపై వెళ్లాలని కోరారు. ఈ సంస్థ ద్వారా నిర్వహించే వాయిస్ ఆఫ్ అమెరికా, రేడియో ఫ్రీ ఆసియా, యూరోప్ లిబర్టీ వంటి వాటిలో కమ్యూనిస్టు, ప్రజాస్వామ్య వ్యతిరేక వార్తలను ప్రచారం చేస్తున్నారు. అవి ఎంతగా రెచ్చగొట్టినా అమెరికా పాలక వర్గానికి వచ్చిన మేలేమీ లేకపోవటంతో ట్రంప్ వాటికి నిధులు నిలిపివేశాడు. ఈ చర్య వలన మూడున్నర వేల మందికి పైగా జర్నలిస్టులు, ఇతర సిబ్బంది ఉపాధి కోల్పోనున్నారు. ఈ సంస్థలలో పని చేస్తూ తప్పుడు వార్తలను ప్రచారం చేసిన జర్నలిస్టులలో విదేశాలకు చెందిన 84 మందిని స్వదేశాలకు పంపాలని నిర్ణయించింది. అయితే వారిలో అనేక మందిని ఆయా దేశాలు కేసులు పెట్టి జైలు పాలు చేసే అవకాశం ఉందట. కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారం చేసేందుకు వివిధ దేశాలలో ప్రైవేటు టీవీలు, పత్రికలకు, కొందరు జర్నలిస్టులకు సిఐఏ, ఇతర సంస్థల ద్వారా పెద్ద ఎత్తున నిధులు అందచేస్తున్న సంగతి తెలిసిందే

# పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్

**– తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలి**
**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మనగళం, నంద్యాల :పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి రాయలసీమ జోన్ లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేసిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. డిఈఓ జనార్ధన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, డిసిఓ శ్రీదేవి, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి మాసంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 81 శాతం ఉత్తీర్ణత సాధించి రాయలసీమ జోన్ లోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు కృషి చేసిన విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసించారు. పదవ తరగతి పరీక్షలు ఏ ఉత్సాహంతో చదివి ఉత్తీర్ణులయ్యారో అదే ఉత్సాహం, తపనతో జీవితంలో ఆఖరి మెట్టు వరకు కొనసాగించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. పదవ తరగతి ఉత్తీర్ణతతోనే మురిసిపోకుండా భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షలలో విజయాలు సాధించేందుకు నిరంతర సాధన చేపట్టాలన్నారు. మన దేశంలో నిర్వహించే రాష్ట్ర, జాతీయ పరీక్షలపై విద్యార్థులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలతో పాటు, రాష్ట్రం, దేశంలో జరుగుతున్న అన్ని అంశాలపై అవగాహన కలిగి వుంటూ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని, తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విషయాలు తప్పనిసరిగా వింటే ఉత్తమ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ చెప్పారు. పెద్దలు ఎంతో అనుభవ పూర్వకంగా చెప్పే మాటలే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలకు అవసరమయ్యే వస్తువులు, పాఠ్యపుస్తకాలు తల్లిదండ్రులే సమకూరుస్తారని, ఆడంబర వస్తువులు కావాలని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టవద్దని పిల్లలకు బోధించారు. జిల్లాలో ఇంకా 19 శాతం విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు ఉత్తీర్ణత సాధించలేకపోయారని... కారణాలు విశ్లేషించుకుని త్వరలో రాబోయే సప్లిమెంటరీ పరీక్షలో పాస్ అయ్యే విధంగా చదివించి మెలకువలు నేర్పించాలని ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఆనందం అధికంగా ఉంటుందని ఉంటుందని అందుకు విద్యార్థులు సహకరించాలన్నారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేసి అభినందించారు. అదే విధంగా వారి అభ్యున్నతి కోసం కృషి చేసిన ఉపాధ్యాయులను కూడా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

# బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



మనగళం, బనగానపల్లె :బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మౌలిక వసతుల కల్పన, పునరుద్ధరణ పనులకు శనివారం రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భూమిపూజ చేశారు.

బనగానపల్లె డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై గత 5 ఏళ్లుగా పట్టించుకునే నాథుడే లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 4 కోట్ల వ్యయంతో కనీస మౌలిక సదుపాయాలు మరియు మరమ్మతులు చేపట్టి డిగ్రీ కళాశాలకు సరికొత్త రూపు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు.



కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ప్రదాన్ మంత్రి ఉచ్ఛతర్ శిక్ష అభియాన్ పథకం కింద రూ. 4 కోట్లు నిధుల కేటాయింపులతో బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల మౌలిక సదుపాయాల సౌకర్యాల అభివృద్ధి పనులు చేపట్టనున్నాం. ముఖ్యంగా విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారు. దీంతో గ్రౌండ్ ఫ్లోర్ 6 గదులతో డిజైన్లతో ఈ నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు.

ప్రస్తుతం టాయిలెట్లు ఉన్నప్పటికీ సరిపోకపోవడం, నీటి కొరత కూడా వేధిస్తోన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, విద్యార్థిని విద్యార్థులకు అదనంగా చెరో ఒక టాయిలెట్స్ నిర్మాణం చేపట్టనున్నాం.

కాంపౌండ్ వాల్ లేకపోవడంతో కళాశాలలో పలుమార్లు దొంగతనాలు జరిగిన పరిస్థితి ఉన్న నేపథ్యంలో.. 500 మీటర్ల కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా చేపడుతున్నామని తెలిపారు. డిగ్రీ కాలేజీలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బిల్టింగ్ పునరుద్దరణ పనులతో పాటు, ఫర్నీచర్ కూడా అందజేయనున్నామన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నామన్నారు.

ఖచ్చితంగా వచ్చే ఏడాది సంక్రాంతి నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు చేపట్టడం జరుగుతోందని మంత్రి పేర్కొన్నారు.

# చౌడేశ్వరి అమ్మవారి నీ దర్శించుకున్న మంత్రి బిసి ...



మన గళం బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని యాగంటి పల్లె గ్రామంలో శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట వేడుకలలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరమ్మ శనివారం పాల్గొన్నారు. మంత్రి దంపతులకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి యాగంటి పల్లె గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి వారి యొక్క యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు . అమ్మవారిని దర్శించిన అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించి పురోహితులచే ఆశీర్వచనం పొందారు.

# విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు..మంత్రి బీసీ

మన గళం బనగానపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుతం కూటమి ప్రభుత్వం యువ నేత విద్యాశాఖ మంత్రి నార లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో విప్లవత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం అన్నారు. బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి బిసి జనార్దన్ రెడ్డి ప్రారంభ అనంతరం మాట్లాడుతూ బనగానపల్లె డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై గత 5 ఏళ్లుగా పట్టించుకునే నాథుడే లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 4 కోట్ల వ్యయంతో కనీస మౌలిక సదుపాయాలు మరియు మరమ్మతులు చేపట్టి డిగ్రీ కళాశాలకు సరికొత్త రూపు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని “ప్రదాన్ మంత్రి ఉచ్చతర్ శిక్ష అభియాన్ పథకం కింద రూ. 4 కోట్లు నిధుల కేటాయింపులతో బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల మౌలిక సదుపాయాల సౌకర్యాల అభివృద్ధి పనులు చేపట్టనున్నాం. ముఖ్యంగా విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారు.. దీంతో గ్రౌండ్ ఫ్లోర్ 6 గదులతో డిజైన్లతో ఈ నిర్మాణం చేపట్టడం జరుగుతోంది. ప్రస్తుతం టాయిలెట్లు ఉన్నప్పటికీ సరిపోకపోవడం, నీటి కొరత కూడా వేధిస్తోన్న పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, విద్యార్థిని విద్యార్థులకు అదనంగా చెరో ఒక టాయిలెట్స్ నిర్మాణం చేపట్టనున్నాం. కాంపౌండ్ వాల్ లేకపోవడంతో కళాశాలలో పలుమార్లు దొంగతనాలు జరిగిన పరిస్థితి ఉన్న నేపథ్యంలో 500 మీటర్ల కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా చేపడుతున్నాం. డిగ్రీ కాలేజీలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బిల్డింగ్ పునరుద్ధరణ పనులతో పాటు, ఫర్నీచర్ కూడా అందజేయనున్నాం. ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయడానికి కృత నిశ్చయంతో ఉన్నాం. ఖచ్చితంగా వచ్చే ఏడాది సంక్రాంతి



నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు చేపట్టడం జరుగుతోంది అని అన్నారు.

# శిథిలావస్థకు చేరుకున్న ఎంపీపీ కార్యాలయానికి భూమి పూజ.

మన గళం కోవెలకుంట్ల : నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం పట్టణంలో 40 సంవత్సరాల క్రితం కట్టిన పాత మండల ప్రజాపరిషత్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో 1.50 కోట్ల వ్యయంతో ఎంపీపీ కార్యాలయ%శీ% నిర్మాణం కు శనివారం రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 ఏళ్ల నుంచి పూర్తిగా పైకప్పు దెబ్బతిని, ఐరన్ కూడా బయటకు వచ్చే పరిస్థితి దీంతో వర్షకాలంలో స్లాబ్ నుంచి నీరు లీక్ కావడంతో అధికారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చినది. ఈ ఎంపీపీ కార్యాలయం నిర్మాణం పూర్తయితే దీని పరిధిలోని దాదాపు 18 గ్రామ పంచాయితీల ప్రజలకు సేవలు అందించడానికి ఈ కార్యాలయం ఉపయోగకరంగా ఉంటుందనీ, ఎంపీపీ కార్యాలయం నిర్మాణ పనులను వచ్చే 6 నెలల కాలంలో పూర్తి చేసి, కోవెలకుంట్ల మండల ప్రజలకు అంకితం చేస్తామన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు.



# శ్రీ చౌడేశ్వరిదేవి నూతన విగ్రహా ప్రతిష్టలో మంత్రి బీసీ దంపతులు





మనగళం, బనగానపల్లె : బనగానపల్లెలో యాగంటి పల్లెలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి – బీసీ ఇందిరమ్మ దంపతులు పాల్గొన్నారు. విగ్రహా ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి యాగంటి పల్లెకు విచ్చేసిన మంత్రి దంపతులకు గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని మంత్రి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి కుటుంబ సభ్యులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి పురోహితులు ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా యాగంటిపల్లి గ్రామస్తులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# కుక్కల దాడిలో చనిపోయిన బాలుని కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**– సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ డిమాండ్**

మనగళం, బేతంచెర్ల :మున్సిపాలిటీ పరిధిలోని హనుమన్ నగర్ కాలనీకి చెందిన సయ్యద్ మొహిద్దీన్ (4) అబ్బాయి కుక్కల దారిలో మరణించడం చాలా బాధాకరమైన విషయం అని బాలుని మృతికి సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్ బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధిత కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియాను ఇవ్వాల్సిందే అని మున్సిపల్ కార్యాలయం నందు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని స్పెషల్ అధికారిణి బషీర్ ఉన్నిసా బేగం, తాసిల్దార్ ప్రకాష్ బాబు, సీఐ వెంకటేశ్వరరావు, కమిషనర్ హరి ప్రసాద్ లకు ఇచ్చారు.

స్పందించిన ప్రభుత్వ అధికార యంత్రాంగం బాలుని మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకొని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి సహాయం అందజేస్తామని



భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కుక్కల తరలింపును సోమవారం నుండి ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు అనంతరం ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, మధు, శ్రీకర్, ప్రదీప్, విజయ్, మారుతి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# మహిళలపై ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ కు పాల్పడే ఆకతాయులకు మంత్రి బీసీ వార్నింగ్

మనగళం, బనగానపల్లె :మహిళలు, విద్యార్థినులపై వేధింపులకు పాల్పడే ఆకతాయిలపై కేసులు నమోదు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హెచ్చరించారు. బనగానపల్లె డిగ్రీ కాలేజ్ అభివృద్ధి పనుల భూమి పూజ కార్యక్రమం అనంతరం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఆకతాయిలపై మంత్రి మండిపడ్డారు. మహిళల విషయంలో హద్దు దాటి వ్యవహరిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని పోలీస్ అధికారులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రత పట్ల కూటమి ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందన్న విషయం ప్రతిఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# రైతుల దాహార్తి తీర్చిన ఎస్డీపీఐ



మనగళం, నంద్యాల :నంద్యాల జిల్లా కార్యదర్శి టీ కరిముల్లా మాట్లాడుతూ నంద్యాల జిల్లా సెంట్రల్ వేర్ హౌస్ లో రైతులు జొన్నలు అన్ లోడింగ్ కోసం తీవ్రపడిగాపులు గాస్తున్న విషయం విదితమే అని, రైతుల సమస్యలు తీర్చడంలో స్థానిక మంత్రులు, అధికారులు ఘోరంగా విఫలం చెందారు అన్నది వాస్తవం అని ఎండాకాలంలో కనీసం రైతుల దాహార్తి తీర్చాలన్న కనీస బాధ్యత కూడా లేకుండా మానవత్వం మరచి రైతుల ఉసురుపోసుకుంటున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులకు కనీస బాధ్యతగా ఈరోజు సోషియల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున త్రాగునీటిని సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. నంద్యాల ఎస్డిపిఐ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ మాజిద్ ఖాన్ గారు మాట్లాడుతూ ఇప్పటికైనా రైతులకు కనీసం మంచి నీటి సౌకర్యం మరియు భోజన సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని కోరారు. ఈ త్రాగునీటి సరఫరా కార్యక్రమంలో అసెంబ్లీ నాయకులు అక్తర్ హుస్సేన్, శిక్షావలి, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజధానికి నిధులు లేకుండా చాక్లెట్ తోనే సరిపుచ్చిన ప్రధానమంత్రి

**- రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర రాజధానికి నిధులు మంజూరు చేసుకోవాలి**

మనగళం, నంద్యాల : రాష్ట్ర రాజధానికి నిధులు మళ్లించకుండా కేవలం చాక్లెట్ ఇచ్చి సరిపుచ్చిన దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి త్వరగా నిధులు మంజూరు చేయాలనీ సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. జి. నాగరాముడు సిపిఐ జిల్లా సమితి సభ్యుడు డి. శ్రీనివాసులు. ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు మాట్లాడుతూ.

దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి 2014లో రాష్ట్ర రాజధానికి ప్రారంభానికి పర్యటించినప్పుడు గుప్పెడు మట్టి కుమ్మరించి. గ్లాసు నీరును ఇచ్చి పోవడం జరిగిందని అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2025లో మరోసారి రాష్ట్ర రాజధానికి పర్యటించ డానికి వచ్చిన నరేంద్ర మోడీ కేవలం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు చాక్లెట్ ఇచ్చి సరిపుచ్చడం రాష్ట్ర అభివృద్ధి ఏమాత్రం జరుగుతుందని ప్రశ్నించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రారంభోత్సవానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీని రాష్ట్రానికి పిలిచి




నిధులపై ఏమాత్రం హామీలు తీసుకోకుండా వేలాదిమందిని రాజధానికి పిలిచి సభలు ఏర్పాటు చేసి ప్రారంభమై అయిపోయిన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీని ఢిల్లీకి పంపడం జరిగింది కానీ రాష్ట్ర రాజధాని పూర్తి చేయాలంటే కొన్ని కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని కేంద్రంలో కూడా కూటమి ప్రభుత్వం అధికారులు ఉంది కావున రాష్ట్ర రాజధాని పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేపించుకొని పూర్తిచేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

# గూడూరు పెట్రోల్ బంకు సమీపంలో ఎమ్మిగనూరు రహదారిలో ట్రాక్టర్లు బైకు ఢీకొనడంతో ఒకరు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం గూడూరు పెట్రోల్ బంకు సమీపంలో ఎమ్మిగనూరు రహదారిలో ట్రాక్టర్లు బైకు ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి






మృతి చెందిన వ్యక్తి సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు ఈ సంఘటనలో మరణించిన వ్యక్తి తిప్పనగ గుర్తించారు ఈ ప్రమాదంలో మరణించిన తిప్పన్న వయసు సుమారుగా 26 సంవత్సరాలు ఉంటాయి

# రోడ్డు ప్రమాదం లో ఇద్దరు మృతి

**- మృతులలో ఒకరు అనంతపురం.. మరొకరిది కడిమెట్ల గ్రామం.**
**- మృతుడి దేహం నుండి వేరుపడిన తల**

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం, ఎర్రకోట గ్రామ విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర ద్విచక్ర వాహనము, బొలెరో వాహనం ఢీ కొనడం తో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం లో ఇద్దరు మృతి చెందారు. మృతులలో ఒకరు అనంత పురం జిల్లా, బుక్కరాయసముద్రం కు చెందిన రజాక్, మరొకరు ఎమ్మిగనూరు మండలం, కడిమెట్ల గ్రామానికి చెందిన కేశన్న అక్కడికక్కడే మృతిచెందురు. ప్రమాదానికి




కారణం సంఘటన స్థలాన్ని బట్టి చూస్తే రెండు వాహనాల అతివేగంగా నడపడం వలనే ప్రమాదం జరిగి ఉంటుందని పలువురు అనుకుంటున్నారు. ప్రమాదం లో అక్కడికక్కడే మృతి చెందిన వ్యక్తి రజాక్ దేహం నుండి తల వేరుపడింది. మరో వ్యక్తి తీవ్ర గాయాలకు గురై ప్రాణాపాయ స్థితిలో కొన ఊపిరితో కొట్టుమిట్టాడు తున్న కేశన్నను సంఘటన స్థలం చేరుకున్న రూరల్ పోలీసులు చికిత్స కోసం 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నప్పటికీ లాభం లేకపోయింది. మృతుడు కేశన్న రైతు, అనంతపురం జిల్లా, బుక్కరాయసముద్రం చెందిన రజాక్ ఎద్దుల కొమ్ములు జీవిరే వ్యక్తి, ఎమ్మిగనూరులో ఆదివారం ఎద్దుల సంత ఉండడంతో రజాక్ ఎమ్మిగనూరుకు వచ్చారు. ఇద్దరు కలిసి ఎమ్మిగనూరు నుండి కడిమెట్ల గ్రామానికి వెళ్తుండగా, ఎమ్మిగనూరు వైపు కు వస్తున్న బొలెరో వాహనం ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.


# ముగిసిన శిక్షణా కార్యక్రమం

మనగళం శ్రీశైలం : దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమము ఈ రోజు (02.05.2025) ముగిసింది. ఐదురోజులపాటు నిర్వహించబడిన ఈ శిక్షణా కార్యక్రమము గత నెల 28వ తేదీన ప్రారంభించబడింది. ఆలయ భద్రతా విధుల పట్ల సిబ్బందికి మరింత అవగాహన కలిగించేందుకు జిల్లా పోలీస్ శాఖ వారిని శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయవలసినదిగా దేవస్థానం కోరడం జరిగింది. తదనుగుణంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూరు డీఎస్పీ శ్రీ ఆర్. రామాంజీనాయక్ ఆదేశాల మేరకు పోలీస్ శాఖవారు ఈ శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి అవగాహన కల్పించారు. దేవస్థానంలో విధులు నిర్వహించే మొత్తం భద్రతా సిబ్బంది రెండు బృందాలుగా విభజించి ఈ శిక్షణను ఇవ్వడం జరిగింది. శిక్షణా కార్యక్రమములో భక్తులకు మెరుగైన సేవలు, క్యూలైన్ల నిర్వహణ, ఉత్సవాల సమయములో రోప్ పార్టీ విధులు, పెట్రోలింగ్ చేసే విధానం, వైద్యపరంగా అత్యవసర పరిస్థితులలో (మెడికల్ ఎమెర్జెన్సీ సమయాలలో) చేయాల్సిన ప్రథమచికిత్స, సీసీ కెమెరాల సర్వేలెన్స్, అగ్నిమాపక పరికరాల వినియోగం, ఇన్సిడెంట్ రిపోర్టింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమములో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జి. ప్రసాదరావు, నంద్యాల జిల్లా సెక్యూరిటీ వింగ్ రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీ మంజునాథ్ మరియు వారి బృందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం షష్ఠిని పురస్కరించుకుని దేవస్థానం ఈ రోజు (03.05.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.





# నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దండి


- డి అడిక్షన్ సెంటర్ ను పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మనగళం, నంద్యాల :నవోదయం 2.0 కార్యక్రమం క్రింద నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్ లో మద్య వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలు – నియంత్రణ పై కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రవికుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఈఓ జనార్ధన్ రెడ్డి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ నవోదయం 2.0 కార్యక్రమం క్రింద 129 గ్రామాలను సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్ది సారా రహిత నంద్యాల జిల్లాగా తీసుకొచ్చేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు సారా వల్ల కలిగే అనర్ధాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా డోన్, బనగానపల్లి, ఆత్మకూరు మండలాల పరిధిలో 19 గ్రామాలు ఏ కేటగిరీగా, 19 గ్రామాలు బి కేటగిరీగా, మిగిలిన గ్రామాల్లో సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని... ఆయా గ్రామాల పరిధిలో సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు.

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) ను పూర్తి స్థాయి ఏర్పాటు చేసిన మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ జి.రాజకుమారి సూపర్డెంట్ ను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం వ్యసనపరుల కోసం వ్యసన విముక్తి కేంద్రం (డి అడిక్షన్ సెంటర్) లో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసి కార్పొరేట్ స్థాయిలో సేవలందించాలని సూచించిందన్నారు. వ్యసన పరుల కోసం ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసి పురుషుల కోసం ఐదు, స్త్రీల కోసం ఐదు బేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ట్రీట్మెంట్ కోసం నమోదయ్యే వారి పేర్లను గోప్యంగా ఉంచి వారికి వైద్యం అందజేస్తామనే భరోసాను కల్పించాలన్నారు. ప్రతి నెల రెండవ, నాలుగవ శనివారాల్లో మద్యం నివారణపై అవగాహన కల్పించాలన్నారు. నవోదయం కార్యక్రమం క్రింద అవగాహన కల్పించడం ద్వారా గడ్డిమేకలపల్లి గ్రామాన్ని సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కలెక్టర్ కు నివేదించారు. డోన్ మండలంలోని అలెబాద్ తాండాలో పెద్ద ఎత్తున సారా తయారీ చేస్తున్నారని అక్కడి నుంచి సుమారు 10 ప్రాంతాలకు సరఫరా చేయడం జరుగుతుందని ఆ తాండా పై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ కు వివరించారు.

# శంకర జయంతి



మనగళం శ్రీశైలం : వైశాఖ శుద్ధ పంచమి సందర్భంగా ఈ రోజు (02.05.2025) ఆదిశంకరుల వారి జయంతి ఉత్సవం నిర్వహించబడింది. ఈ జయంతి ఉత్సవంలో భాగంగా ఫాలధార – పంచధారల వద్ద గల శంకరమందిరంలో ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ముందుగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ ఆలయ అర్చకులు, వేదపండితులు మహాగణపతిపూజను నిర్వహించారు. తరువాత వేదమంత్రాలతో చంద్రమౌళీశ్వరస్వామివారికి, శ్రీ శారదాదేవికి, శంకరులవారికి విశేషంగా అభిషేకం జరిపించబడింది. పంచామృతాలతోనూ, వివిధ ఫలరసాలతోను, పుణ్యజలంతోను ఈ అభిషేకం ఎంతో శాస్త్రోక్తంగా చేయబడింది. తరువాత పుష్పార్చన, మహానివేదనలను చేయడం జరిగింది.. కాగా ఆదిశంకరులవారికి, శ్రీశైలక్షేత్రానికి చాలా దగ్గరి సంబంధం ఉంది. శంకరులవారు శ్రీశైలంలోని పాలధార –పంచధార వద్ద కొంతకాలం తపస్సు చేసి ఇక్కడే తమ శివానందలహరి గ్రంథాన్ని రచించారు. ఈ శివానందలహరిలో శ్రీశైలక్షేత్రాన్ని, శ్రీభ్రమరాంబా మల్లికార్జునులను స్తుతించారు. అదేవిధంగా శంకరులవారు యోగతారావళి అనే గ్రంథంలో శ్రీశైలంలోనే సమాధిని పొందాలని అభిలషించారని చెప్పబడుతోంది. ఈ పూజా కార్యక్రమాలలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, అసిస్టెంట్ కమీషనర్ ఇ. చంద్రశేఖరరెడ్డి, అర్చకస్వాములు, వేదపండితులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# కోడుమూరులో 18 సంవత్సరాల బాల బాలికలకు ఉచిత వాలీబాల్ సమ్మర్ క్యాంపు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణం లో మే 1 వ తేదిన నుండి 30 వ తేదిన వరకు 8 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాల బాలికలకు ఉచిత వాలీబాల్ సమ్మర్ క్యాంపు కోడుమూరు గర్ల్స్ హై స్కూల్ నందు నిర్వహించబడును బాలురకు కోచ్ చిన్న అధ్వర్యంలో మరియు బాలికలకు నౌమిత ప్రభ అధ్వర్యంలో ఉదయం 06.30 గంటల నుండి 08.30 గంటల వరకు సాయంత్రం 04.30 గంటల నుండి 06.30 గంటల వరకు నిర్వహించబడును ఎవరైనా ఈ క్యాంపు లో పాల్గొనదలచిన యెడల సంప్రచిన్చావాల్సిన ఫోన్ నెంబర్ : బాలురకు కోచ్ చిన్న: 7093108115, బాలికలకు నౌమిత ప్రభ :6305093345 ఈ అవకాశాన్ని బాల బాలికలందరూ ఉపయోగించుకోవాలని కోచ్ చిన్న మరియు నమిత ప్రభ తెలియజేశారు




# సాంస్కృతిక కార్యక్రమాలు







మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (02.05.2025) శ్రీ కె. లక్ష్మీశ్వేత మరియు వారి బృందం, మార్కాపురం, ప్రకాశం జిల్లా వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, మూషికవాహన, శివతాండవం, శివాష్టకం, బిల్వాష్టకం, లింగాష్టకం, శంకర శశిధర, బాలాత్రిపుర సుందరి తదితర అష్టకాలకు, గీతాలకు మేధ, మోక్షశ్రీ, కీర్తి, కార్తిక, భవిష్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి. కార్యక్రమాలు

# డీఎస్సీ ఉచిత ఆన్ లైన్ శిక్షణా తరగతుల పోస్టర్ ని ఆవిష్కరించిన ఎం.పి నాగరాజు



మనగళం కర్నూలు : డీఎస్సీ అభ్యర్థులు ఉచిత ఆన్ లైన్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు సూచించారు.. ఎం.పి నాగరాజు సహకారంతో జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు మరియు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కర్నూలు పార్లమెంట్ పరిధిలో ని డీఎస్సీ 2025 ఎస్జీటీ అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ శిక్షణా తరగతుల కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ బాంగ్లాలో కలెక్టర్ రంజిత్ బాషాతో కలిసి ఎం.పి ఆవిష్కరించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా రిజిస్టర్ చేసుకున్న 500 మంది అభ్యర్థులకు మాత్రమే ఉచిత శిక్షణా తరగతులు ఇవ్వడం జరుగుతుందని, ఈ నెల 7 వ తేది లోపల ఆసక్తి గల అభ్యర్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.. రిజిస్ట్రేషన్ కోసం 9292207601 అనే ఫోన్ నెంబర్ కి వాట్సప్ ద్వారా తమ పేరు , అడ్రెస్ వివరాలతో పాటు ఆధార్ కార్డు, డీఈడీ సర్టిఫికేట్ కాపీలను పంపాలన్నారు.. ఇక రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్య మంత్రి చంద్రబాబు డి.ఎస్.సి ఫైల్ పై తొలి సంతకం చేసి ఇచ్చిన మాట ప్రకారం మెగా డి.ఎస్.సి నోటిఫికేషన్ విడుదల చేయడమైనదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం లో కర్నూలు జిల్లాలో టీచర్ల కొరత అధికంగా ఉండి విద్యార్థుల అభివృద్ధి కి తీవ్ర ఆటంకంగా ఉండిందని, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కర్నూలు జిల్లా పై ప్రత్యేక శ్రద్ధ చూపి అత్యధిక టీచర్ పోస్టులను కేటాయించారని, అందులో 1680 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులను కేటాయించారని తెలియచేసారు. కర్నూలు పార్లమెంట్ పరిధిలోని అభ్యర్థులు కోచింగ్ కొరకు అనేక వ్యయ ప్రయాసలకు గురి అవుతున్న విషయం ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రం లో ఉత్తమ కోచింగ్ అందిస్తున్న ఎస్ పబ్లికేషన్స్ వారితో మాట్లాడి కర్నూలు పార్లమెంట్ పరిధిలో ని అభ్యర్థులకు ఉచిత ఆన్ లైన్ కోచింగ్ అందిస్తున్నామని ఎం.పి తెలిపారు... ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్, సెట్కూరు సీ.ఈ.ఓ వేణు గోపాల్, ఎంప్లాయిమెంట్ అధికారి సోమ శేఖర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310